# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 161 | పేజీలు : 08 | శుక్రవారం | 19-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## ఎవరు అడ్డం పడ్డా ఫ్యూచర్‌సిటీని నిర్మించి తీరుతాం

సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వన మహోత్సవాన్ని ప్రారంభించిన సీఎం

గుర్రంగూడ అర్బన్ ఎకో పార్క్ నమూనా సీఎంకు వివరించిన అటవీ అధికారులు

హరిత నిధి ద్వారా నాగలింగం మొక్క నాటిన సీఎం



హైదరాబాద్ పల్స్,రంగారెడ్డి

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో మూసీ ప్రక్షాళన చేసి తీరతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు అడ్డం వచ్చినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సబర్మతి, గంగా నది కంటే అత్యంత సుందరంగా మూసీ నదిని తీర్చిదిద్దుతామని తేల్చి చెప్పారు. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వన మహోత్సవాన్ని మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం రిజర్వ్ ఫారెస్టులో 17.84 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, హైదరాబాద్ గ్రీన్ మెట్రో పోలీస్ ప్రారంభించారు. హైదరాబాద్‌లో చెరువులు కబ్జాలు చేయడం వల్లే కాలనీల్లో నీళ్లు నిల్వ ఉంటున్నాయని, వాటిని నివారించేందుకే హైడ్రాను తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ దాన్ని కొంతమంది

2

## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర..

7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి



- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తున్నారన్న జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకులనే ప్రజలు కనుమరుగు చేస్తారని వ్యాఖ్య
- ఉన్న పథకాలను చెడగొట్టొద్దని హితవు

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్సూరెన్స్

## బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు



- నేను జైల్లో ఉన్నప్పుడు..బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు: కవిత
- గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేసిన కవిత
- తాను జైల్లో ఉన్నప్పుడు కొందరు నేతలు తన వద్దకు వచ్చారన్న కవిత
- బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో వచ్చారని వెల్లడి
- ఆ ప్రతిపాదనను తాను తీవ్రంగా వ్యతిరేకించానన్న కవిత
- పార్టీ కోసం ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా సిద్ధపడ్డానని వెల్లడి

2

## జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్..

- ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు(గురువారం) టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్,

## వ్యక్తిగత సమస్యలు పార్టీపై రుద్ద వద్దు

: నేతలకు మల్లు రవి సూచన



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఎంతటి వారైనా సరే వారి వ్యక్తిగత సమస్యలను పార్టీపై రుద్ద వద్దని నేతలకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేకుంటే రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని నేతలకు ఆయన సూచించారు. గురువారం గాంధీ భవన్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరవుతారన్నారు.

## 7 రకాల సన్నాలకు బోనస్

రైతు భరోసా తేదీలో మార్పు

- వానాకాలం సాగుకు రైతు భరోసా ఇవ్వాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం
- హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై చర్చ
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై చర్చించిన సీఎం, మంత్రులు

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ అనధికార సమావేశంలో రైతు భరోసా సహా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వానాకాలం సాగుకు రైతు భరోసాను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 30 నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ నెల 30న మధిరలో

## ఏపీలో చోటులేదు

- 'నాన్-సీరియస్ ప్లేయర్స్'కు ఏపీలో చోటులేదు : సీఎం చంద్రబాబు
- రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ. 30,515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సుమారు 30 వేల ఉద్యోగాలు రానున్నాయని అంచనా
- పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతికి చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇథనాల్, సెమీ కండక్టర్ల పరిశ్రమలను ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం
- ప్రాజెక్టులు ప్రారంభించాకే ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి లోకేశ్ స్పష్టీకరణ

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు చేరేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన 18వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ. 30,515 కోట్ల విలువైన 50 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఈ కంపెనీల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో 29,677 ఉద్యోగాలు రానున్నాయని అంచనా వేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన కేవలం ధనికులకే సాధ్యమనే భావనను తొలగించి,

## తీర ప్రాంతాల్లో హరిత వలయాలు

'కోస్తా గ్రీన్ బెల్ట్'పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సమీక్ష

- అటవీ, పర్యాటక ఉన్నతాధికారులతో పవన్ సమీక్షా సమావేశం
- గ్రీన్ జోన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చన్న పవన్
- స్థానిక ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని సూచన

హైదరాబాద్ పల్స్,అమరావతి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహజ వనరులను వాడుకుంటూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి

2




## అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం

మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- కేజీబీవీ హాస్టళ్లలో విద్యార్థినులందరికీ బంక్ బెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశం
- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయానికి నిర్ణయం
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతూ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన

# రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర..

మొదటి పేజీ తరువాయి

ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు.మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

# 7 రకాల సన్నాలకు బోనస్

మొదటి పేజీ తరువాయి

బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు.

**ఈ నెల 30న రైతుభరోసా నిధులు విడుదల**

వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 30న మధిరలో జరిగే భారీ బహిరంగ సభలో రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఏడు రకాల సన్న రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లుగా వివరించారు. యాసంగి సీజన్‌లో సుమారు 80 లక్షల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపిన ఆయన, కేంద్రం మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రుల సమావేశంలో డిమాండ్ చేసినట్లు వివరించారు.వానాకాలంలో ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కోరుతూ దిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కలవాలని నిర్ణయించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రామగుండంలో ఉత్పత్తయ్యే ఎరువుల్లో అత్యధికంగా రాష్ట్రానికే కేటాయించాలన్నారు. హైదరాబాద్? మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు బీజేపీ ఎంపీలు కలిసి రావాలని కోరారు. ఇకపై డిజిటల్ కేబినెట్ సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

**ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తాం**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్?నినో ప్రభావం రాష్ట్రంపై ఎక్కువగా ఉండొచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలతో విత్తనాలు వేయాలని రైతులను కోరుతున్నామన్నారు. ఎరువుల పంపిణీ, ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. లక్షమెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ యూరియాను కేంద్రం పంపించలేదన్నారు. తెలంగాణలో పండిన పంటలను కొనుగోలు చేయట్లేదని ఆక్షేపించారు. 17 లక్షల మెట్రిక్ టన్నులు తాము కొనుగోలు చేస్తే కేంద్రం ఇంకా కొనుగోలు చేయట్లేదన్నారు. తాము డిమాండ్ చేసినట్లు యూరియా రాకపోతే ఉద్యమం ద్వారానైనా సాధిస్తామన్నారు

# జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్..

మొదటి పేజీ తరువాయి

పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు.పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# తీర ప్రాంతాల్లో హరిత వలయాలు

మొదటి పేజీ తరువాయి

నారా లోకేశ్ నిరంతరం కసరత్తులు చేస్తున్నారు. ఇందులో భాగంగా... ఏపీకి ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతాన్ని అటు టూరిజం పరంగా, ఇటు పర్యావరణ పరంగా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళుతోంది.ఏపీ కోస్తా తీరాన్ని శరవేగంగా అభివృద్ధి చేయడమే కాకుండా, పర్యావరణ రక్షణ కోసం 'కోస్తా గ్రీన్ బెల్ట్'ను విస్తరించేందుకు డిప్యూటీ పవన్ కల్యాణ్ నడుం బిగించారు. ఇందులో భాగంగా ఈరోజు సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తీర ప్రాంతాల్లో భారీగా మొక్కలు నాటి, హరిత వలయాలను (గ్రీన్ జోన్స్) ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చని, తుపానుల తీవ్రతను తగ్గించవచ్చని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దీనికోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ గ్రీన్ బెల్ట్ ప్రాజెక్ట్‌లో కేవలం ప్రభుత్వానిదే కాకుండా స్థానిక ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో సామాజిక అడవుల పెంపకానికి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అధికారులకు స్పష్టం చేశారు.

# బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు.తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు. "నేనేం తప్పు చేయలేదు.. ఏదో ఒకరోజు బెయిల్‌పై కచ్చితంగా బయటకు వస్తాను, అంతవరకు పార్టీని వేరే పార్టీకి త్యాగం చేయవద్దని వారితో చెప్పాను. పార్టీ మనుగడ కోసం జైల్లో నా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డాను" అని కవిత వివరించారు.ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు. ఎన్నికల సమయంలో చర్చ అంతా కేవలం ప్రభుత్వ వైఫల్యాల గురించే జరిగిందని, కానీ ఆ చేదు నిజాన్ని అంగీకరించడానికి బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పటికీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. పార్టీలో తాను తీవ్రమైన పక్షపాతాన్ని, అవమానాన్ని చవిచూశానని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# నిర్మించి తీరుతాం

మొదటి పేజీ తరువాయి

భూతంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. న్యాయంగా నిర్మాణాలు చేసిన వారికి జోలికి హైడ్రా వెళ్లదని స్పష్టం చేశారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు.

దిల్లీ, ముంబయి పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదనే అంతర్జాతీయ ప్రమాణాలతో ఎల్బీనగర్ ప్రాంతంలో 424 ఎకరాలతో పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దిల్లీలో గాలి, నీరు మట్నత్తం విషమని అక్కడ నివసించలేమని, వర్షం వస్తే ముంబయి, బెంగళూరులో బయటకు రాలేని పరిస్థితి ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దిల్లీ, ముంబయి, బెంగళూరు పరిస్థితి హైదరాబాద్ నగరానికి రాకూడదనే తమ ప్రయత్నమని తెలిపారు. మూసీ అభివృద్ధి చేస్తామంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. గతంలో మూసీ చుట్టుపక్కల ఉంటే దోమలు నోట్లోకెళ్లేవన్నారు.

అలా చెప్పిన ఆయన ఈసారి గెలవడు

కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలనే తాము ప్రయత్నిస్తున్నామని, నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారని రేవంత్ రెడ్డి మండపడ్డారు. అలా చెప్పిన ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవడన్నారు. వాళ్ల ఫ్యూచర్?ను ప్రజలు నిర్ణయిస్తే ఫాంహౌస్‌కు పరిమితమయ్యారన్నారు. కల్వకుంట వాళ్ల కడుపు నిండా కాలకూట విషమేనని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. మూసీలో కాలుష్యం కంటే కల్వకుంట వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజలు వాళ్లకు బుద్ధిచెప్పారన్నారు. ప్రజలు మురికిలోనే పొర్లాలని వాళ్లు భావిస్తున్నారన్నారు.

ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సబర్మతి, యమునా కంటే గొప్పగా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. ఎవరు అడ్డంపడి దొర్లినా, ఎండ్రిన్ తాగినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామన్నారు.

# అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం

మొదటి పేజీ తరువాయి

పీఎంశ్రీ పథకం నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఈ ఘనత సాధించిన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, అభ్యసన సామర్థ్యాల పెంపు, మౌలిక వసతుల కల్పనపై పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.

మౌలిక వసతులు, విద్యార్థి కిట్లపై ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఈ ఏడాది 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభమైన 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్ల పంపిణీని మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, రాష్ట్రంలోని 430 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) చదువుకుంటున్న 1,06,360 మంది విద్యార్థినులకు సౌకర్యవంతమైన వసతి కల్పించేందుకు 53,180 బంక్ బెడ్లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ సదుపాయాన్ని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలకు కూడా విస్తరించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 2,03,430 మంది విద్యార్థులకు కూడా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.

అనాథ పిల్లలకు 'తల్లికి వందనం' భరోసా

తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు సైతం ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలన్న లక్ష్యంతో మంత్రి లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'తల్లికి వందనం' పథకాన్ని అనాథ పిల్లలకు కూడా వర్తింపజేయాలని, ఇందుకోసం వారి గార్డియన్ల వివరాలను కచ్చితత్వంతో సేకరించాలని ఆదేశించారు. ఒకవేళ ఎవరూ లేని పక్షంలో, ఆ నిధులను నేరుగా జిల్లా కలెక్టర్‌కు పంపి, వారి ద్వారా పిల్లలకు చేరేలా చూడాలన్నారు.అంతేకాకుండా, అనాథ పిల్లల పేరుపై బ్యాంకు ఖాతాలు తెరిచి, పథకం నిధులను నేరుగా జమ చేయాలని సూచించారు. వారి చదువు పూర్తయ్యాక ఆ మొత్తాన్ని వారు స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఒక శాశ్వత విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ఇది వారి భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భరోసా ఇస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

అభ్యసన సామర్థ్యాల పెంపు, తెలుగు భాషకు ప్రాధాన్యం

పబ్లిక్ పరీక్షల్లో ఎక్కువమంది విద్యార్థులు గణితం, సైన్స్, తెలుగు సబ్జెక్టుల్లో విఫలమవుతున్నారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన లోకేశ్, ఎట్టి పరిస్థితుల్లోనూ మాతృభాష తెలుగును విస్మరించవద్దని, ఈ విషయంలో ఉపాధ్యాయులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టుల్లో బ్రిడ్జి కోర్సు మెటీరియల్ తయారుచేసి, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు తరగతులు నిర్వహించాలన్నారుముఖ్యంగా కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి సీతారామరాజు, పోలవరం వంటి ప్రాంతాల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయుల లభ్యతను సమీక్షించి కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల హాజరు శాతం 95కి తగ్గకుండా, మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ పడకుండా చూడాలన్నారు.

# ఏపీలో చోటులేదు

మొదటి పేజీ తరువాయి

సామాన్యులు కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అనువైన వాతావరణం సృష్టించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధి జరుగుతోంది. ఈ ఫలాలు పేద, మధ్య తరగతికి ఉద్యోగాల రూపంలోనే కాకుండా, వారు కూడా కంపెనీలు స్థాపించేలా ప్రోత్సహించాలి. స్టార్టప్‌లకు పెద్దపీట వేయాలి. దీనికోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీఐహెచ్ (ఆర్టీఐహెచ్) సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు ఆకర్షించాలి" అని దిశానిర్దేశం చేశారు.ప్రాజెక్టులకు అనుమతులు పొందాక వెంటనే పనులు ప్రారంభించని సంస్థల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, 'నాన్-సీరియస్ ప్లేయర్స్'కు ఏపీలో చోటులేదని హెచ్చరించారు.

ఇథనాల్, సెమీ కండక్టర్లకు పెద్దపీట

ఇథనాల్ ఆధారిత ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించాలని, దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు ఇంధన దిగుమతుల భారం తగ్గుతుందని సీఎం అన్నారు. 40 శాతం ఇథనాల్ బ్లెండింగ్‌కు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో ఇథనాల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు.అదేవిధంగా, సెమీ కండక్టర్ల తయారీకి అవసరమైన ఎకోసిస్టమ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, లీథియం అయాన్, ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీల ఉత్పత్తిని ప్రోత్సహించాలని ఆదేశించారు. రైతుల కోసం ప్రత్యేకంగా మైక్రో ఇరిగేషన్ ఎక్విప్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేయాలని, దీనివల్ల రైతులకు తక్కువ ధరకే పరికరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

పర్యాటకం, మౌలిక వసతులపై దృష్టి

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. సూర్యలంక బీచ్‌కు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని, హార్సిలీ హిల్స్‌లో మంచి రిసార్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. పురాతన స్వర్ణగిరిగా పేరున్న జొన్నగిరి గోల్డ్ మైన్ ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. పారిశ్రామిక ప్రాంతాల వద్ద కార్మికులకు అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు చేపట్టాలని, ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను ఆటోమేషన్ చేసి రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ తయారీ కేంద్రాన్ని వేగంగా పూర్తి చేయాలని, బెంగళూరు-పుట్టపర్తిని ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్‌గా మార్చాలని ఆదేశించారు.

# వ్యక్తిగత సమస్యలు పార్టీపై రుద్ద వద్దు

మొదటి పేజీ తరువాయి




కామారెడ్డిలో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారని వివరించారు.షబ్బీర్ అలీకి నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఆదివారం కమిటీ ముందు హాజరు కావాలని ఆయనకు సూచించామన్నారు. అందుకు షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముందుగా షబ్బీర్ అలీ ఇచ్చిన ఫిర్యాదుపై క్రమశిక్షణ కమిటీ చర్చించిందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత తమ నిర్ణయం ప్రకటిస్తామని మల్లు రవి వెల్లడించారు. పార్టీ వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన క్రమశిక్షణ కమిటీ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని నేతలకు ఎంపీ మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు.

# ఎస్.బి.ఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, నారాయణ ఖేడ్ :**
మనూర్ మండలం రాయిపల్లి గ్రామంలో గల వైటీసీ (యువత శిక్షణ కేంద్రం)లో శిక్షణ పొంది భారత సైన్యంలో చేరే సైనికుల అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ ఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "ముందుగా వైటీసీ నుండి భారత సైన్యంలో ఎంపికైన 27 మంది అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఇలాంటి నాణ్యమైన శిక్షణ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో వెళ్ళాలని తెలిపారు."మనూర్ ఎస్.ఐ కోటేశ్వర్ రావు మాట్లాడుతూ "తరచూ నేను ఇక్కడికి వచ్చి చూస్తుంటాను ఇక్కడి అభ్యర్థుల క్రమశిక్షణ, నేర్చుకునే విధానం, భవిష్య భారత్ సంస్థ సభ్యుల విధానాలు చాలా బాగున్నాయని" తెలిపారు.మనూర్ మండల విద్యాధికారి రాజశేఖర్ షెట్కర్ మాట్లాడుతూ " జై జవాన్ జై కిసాన్ అనే నినాదం ద్వారా సైనికుల యొక్క ప్రాముఖ్యతను, గౌరవాన్ని తెలుపుతాయి అలాంటి ప్రాముఖ్యత కలిగిన సైనికులుగా ఎంపికైన అందరూ అదృష్టంగా భావించి దేశ సేవా చేయాలని తెలిపారు". భవిష్య భారత్ సభ్యులు మాట్లాడుతూ " ఇప్పటి వరకు ఆర్మీ మరియు పారామిలటరీ లో 45 మంది అభ్యర్థులు వైటీసీ నుండి ఎంపికయ్యారని. మరింత మందిని ఎంపిక చేసే విధంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం ఎంపిక అయిన అభ్యర్థులకు మరియు అతిథులకు సన్మానించారు. ఈ



కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ రెడ్డి, యస్ ఐ కోటేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాజశేఖర్ షెట్కర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలమ్మ, గ్రామ పెద్దలు ఖమరుద్దిన్, ఫజిల్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత : నీలం మధు ముదిరాజ్

## తెల్లాపూర్ శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18 :**
నూతన దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జ్యోతిరావుపూలే కాలనీలో వెలసిన శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ శివ పంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. జూన్ 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు వేద పండితుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామి వారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... భక్తిభావం అనేది మనుషులలో మానసిక ప్రశాంతతను, సానుకూల శక్తిని నింపుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆకాంక్షించారు. ఇంతటి అద్భుతమైన ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఫౌండర్స్ కొల్లూరి అమృత సత్యయ్య దంపతులకు, భరత్, ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భగవంతుని కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ పుష్పనాగేష్ యాదవ్, సీనియర్ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, డాకూర్ రామ్ మోహన్ రెడ్డి, లింగం, మధుసూదన్, రవి చారి, పాండు, బాబు గౌడ్, ఐలేష్ యాదవ్, ధరణి రాజు, రాజేష్, లక్ష్మణ్, కాంగ్రెస్ శ్రేణులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదల ఇళ్లను కూల్చి వేసిన హెచ్ఎండిఏ అధికారులు

**భయభ్రాంతులకు గురిచేసిన హెచ్ఎండిఏ అధికారలు**

**మాకు ఎలాంటి నష్టపరిహారం అందలే రైతులు ఆవేదన**

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18 :**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండల పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో సర్వే నంబర్ 125 భూమిలో నిరుపేదల ఆవాసాలను హెచ్ఎండిఏ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడంపై నిరుపేద రైతులు తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తమ భూమిలో ఏర్పాటు చేసుకున్న నివాసాలను కూల్చివేయడంపై కొమరం గూడెం యాదమ్మ, కంది స్వామి, రైతులు కన్నీరు మున్నిరయ్యారు. గతంలో పేద దళితులమైన మాకు ఇందిరాగాంధీ జీవనోపాధి కోసం ఈ భూములను కేటాయించిందని అందులో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని రెండు తరాలు మారడంతో తమ కుటుంబం సభ్యులు సంఖ్య పెరగడంతో ఇంటి స్థలాలు లేక ఇక్కడ నివాసాలను ఏర్పాటు చేసుకుంటున్నామని కానీ రెవిన్యూ హెచ్ఎండిఏ అధికారులు హెచ్ఎండిఏ సంస్థ కు భూమిని కేటాయించామని తమకు నష్టపరిహారం చెల్లించామని చెబుతున్నారన్నారు. కానీ మాకు ఎలాంటి నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదు మేము ఎవరికీ భూమిని ఇవ్వలేదని రైతులు గోడు వెళ్ళబోశారు. తమ తాత ముత్తాతల నుంచి ఇదే భూమిలో తాముంటున్నామని ఇప్పుడు ఏ విధంగా ప్రభుత్వం తమ భూమిని లాక్కుంటుందని ప్రశ్నించారు. తమ భూమి ఎవరికి ఇచ్చేది లేదని ఇక్కడ తమకు ఎలాంటి ఇబ్బంది చేసిన మూకుమ్మడిగా కుటుంబ ఆత్మహత్యలే శరణ్యమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.





# ఉప్పరిగూడెంలో ఉద్రిక్త పరిస్థితులు.. న్యాయం కోసం మధ్యాహ్న భోజన కార్మికురాలి ధర్నా

## మద్దతు తెలిపిన పలు రాజకీయ పార్టీలు గ్రామస్తులు

**హైదరాబాద్ పల్స్, జూన్ 18, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట మధ్యాహ్న భోజన కార్మికురాలు నాగంటి మంగమ్మ గురువారం చేపట్టిన నిరసన కార్యక్రమం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. దాదాపు 26 సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ సేవలందిస్తున్న తనను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, సరైన కారణాలు తెలియజేయకుండా విధుల నుంచి తొలగించారని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ, తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని, గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అన్యాయంగా ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను



ఎన్నో సంవత్సరాలుగా నిబద్ధతతో విధులు నిర్వర్తించినప్పటికీ తన సేవలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకున్న నిర్ణయం బాధాకరమని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామ ప్రజల సమక్షంలో తనను అవమానించే విధంగా ప్రవర్తించారని, తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. తనకు జరిగిన అన్యాయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాలేదని, అందుకే చివరి మార్గంగా పాఠశాల ఎదుట ధర్నాకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. మంగమ్మ చేపట్టిన నిరసనకు పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు సంఘీభావం ప్రకటించారు. ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాటానికి పూర్తి మద్దతు అందిస్తామని వారు స్పష్టం చేశారు. ధర్నా నేపథ్యంలో పాఠశాల పరిసరాల్లో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, గ్రామంలో ఈ వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. మంగమ్మ ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితురాలికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నగల్ గిద్దలో బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, నారాయణఖేడ్ :**
నగల్ గిదథ మండల కేంద్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలుర వసతి గృహాన్ని (హాస్టల్) గురువారం నాడు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వసతి గృహంలోని గదులను, విద్యార్థులకు కల్పించిన వసతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరుపేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మెరుగైన సౌకర్యాలు, పౌష్టికాహారం అందించాలని సంబంధిత అధికారులను, వార్డెన్‌ను ఆదేశించారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారీ అకిలేష్ రెడ్డి, వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18:**
పాటన్ చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి ప్రవాహ అత్యవసర పరిస్థితులపై అవగాహన కార్యక్రమం

**మేడ్చల్ పోలిస్ స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద అవగాహన కార్యక్రమం**

**మేడ్చల్ టౌన్, జూన్ 18,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
వర్ష కాలంలో భారీ వర్షాల వల్ల అత్యవసర పరిస్థితులను అనుకరించి,ఆ



సమయంలో ఎలా స్పందించాలో తెలుసుకోవడానికి చేసే అభ్యసనం (అవగాహన ) కార్యాక్రమాన్ని మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు, పోలీసులు, విపత్తు ప్రతిస్పందన సంస్థ (హైడ్రా ) సంయుక్త ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణ ప్రజలకి,వాహన దారులకి అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన రోడ్లు, పట్టణ ప్రాంతాలలో, విధుల్లో భారీ వర్షాల వల్ల వీధులు,రోడ్లు చెరువులను తలపించేలా నీటితో మునిగిపోవడం,జలమయం అయ్యి నీరు బయటకు పోయే మార్గం లేకపోవడం వల్ల భూమి నీటితో నిండి బురదగా మారడం వంటి సమస్యలను వరదనీటి ప్రవాహ అత్యవసర పరిస్థితులపై అభ్యసనం (అవగాహన ) ప్రక్రియ ద్వారా తెలియచేసారు. ఈ కార్యాక్రమంలో మేడ్చల్ పట్టణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.

# పఠనమే ప్రగతికి తొలి మెట్టు....

**జాతీయ పఠన దినోత్సవం - పుస్తకం నుంచి వ్యక్తిత్వ వికాసం వరకు**

**జూన్ 19 - జ్ఞానానికి, అక్షరాస్యతకు అంకితమైన రోజు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, తెలంగాణ బ్యూరో :** పఠనం అనేది కేవలం ఒక అభ్యాస ప్రక్రియ మాత్రమే కాదు; అది మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. మానవ నాగరికత ఆరంభం నుంచే జ్ఞాన ప్రసారానికి, భావ వ్యక్తీకరణకు, సంభాషణకు పఠనం ప్రధాన మాధ్యమంగా నిలిచింది. అయితే సాంకేతిక విప్లవం, డిజిటల్ వినోద సాధనాల విస్తరణతో పుస్తక పఠనం క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో పఠన సంస్కృతిని పునరుద్ధరించి, అక్షరాస్యతకు కొత్త ఊపునిచ్చిన మహనీయుడు పి.ఎన్. పణికర్. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం జూన్ 19న జాతీయ పఠన దినోత్సవం జరుపుకుంటారు.

జాతీయ పఠన దినోత్సవం:

భారతదేశంలో పఠన సంస్కృతిని ప్రోత్సహించడానికి, అక్షరాస్యత ప్రాముఖ్యతను తెలియజేయడానికి నిర్వహించే ప్రత్యేక దినోత్సవమే జాతీయ పఠన దినోత్సవం. భారత గ్రంథాలయ ఉద్యమ పితామహుడిగా పేరొందిన పుతువయిల్ నారాయణ పణికర్ (పీ.ఎన్. పణికర్) గారి సేవలను స్మరించుకుంటూ ఈ రోజును జరుపుకుంటారు.

**పి.ఎన్. పణికర్ – అక్షరాస్యత ఉద్యమానికి మార్గదర్శి**

పి.ఎన్. పణికర్ ఒక ఉపాధ్యాయుడు, విద్యావేత్త, సామాజిక సంస్కర్త. కేరళలో గ్రంథాలయ ఉద్యమానికి శ్రీకారం చుట్టి ప్రజల్లో పఠనాభిరుచిని పెంపొందించేందుకు విశేష కృషి చేశారు. ఆయన స్థాపించిన గ్రంథాలయాలు వేలాది మందికి జ్ఞాన ద్వారాలను తెరిచాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పుస్తకాలు అందుబాటులోకి రావడంతో అక్షరాస్యత విస్తరించడానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి.

**జాతీయ పఠన దినోత్సవ చరిత్ర:**

1995 జూన్ 19న పి.ఎన్. పణికర్ మరణించారు. ఆయన సేవలను గుర్తిస్తూ కేరళ ప్రభుత్వం 1996లో జూన్ 19ను పఠన దినోత్సవంగా ప్రకటించింది. అనంతరం ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించింది. 2017లో భారత ప్రభుత్వం జూన్ 19ను జాతీయ పఠన దినోత్సవంగా గుర్తించి దేశమంతటా నిర్వహించేందుకు ప్రోత్సహించింది.

**పఠన దినోత్సవం ప్రాముఖ్యత:**

ఒకప్పుడు పుస్తకాలు కొద్దిమందికే అందుబాటులో ఉండేవి. గ్రంథాలయాల స్థాపనతో ప్రతి ఒక్కరికీ జ్ఞానం చేరువైంది. పఠనం ద్వారా భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, విశ్లేషణాత్మక దృక్పథం, సృజనాత్మకత పెరుగుతాయి. విద్యార్థుల్లో




అధ్యయనాసక్తి, క్రమశిక్షణ, స్వయంకృషి వంటి విలువలు పెంపొందుతాయి. ప్రస్తుత డిజిటల్ యుగంలో పఠన అలవాటు తగ్గిపోతున్న నేపథ్యంలో పుస్తకాల ప్రాముఖ్యతను గుర్తు చేయడంలో ఈ దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది.

పఠనం –వ్యక్తిగత వికాసానికి పునాది:

పుస్తకం మనిషికి ఉత్తమ మిత్రుడు. చదవడం ద్వారా జ్ఞానం పెరగడమే కాకుండా జీవితాన్ని అర్థం చేసుకునే దృక్పథం కూడా అభివృద్ధి చెందుతుంది. మంచి పుస్తకాలు మనలో సానుకూల ఆలోచనలను పెంపొందించి, సమాజానికి బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతాయి.

**ముగింపు:**

జాతీయ పఠన దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు; జ్ఞాన సమాజ నిర్మాణానికి పిలుపు. పుస్తక పఠనాన్ని జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా వ్యక్తిగతంగా, సామాజికంగా, జాతీయంగా అభివృద్ధి సాధించవచ్చు. పి.ఎన్. పణికర్ చూపిన మార్గంలో నడుస్తూ పఠన సంస్కృతిని ప్రతి ఇంటికీ, ప్రతి హృదయానికీ చేరవేయడం మనందరి బాధ్యత.

పఠన ప్రేరణాత్మక సూక్తులు:

చదివే మనిషి ఎదుగుతాడు... చదివే సమాజం అభివృద్ధి చెందుతుంది.

చదివే భారతం – అభివృద్ధి భారతం.

ఈరోజు ఒక పుస్తకం చదవండి, రేపు ఒక ప్రపంచాన్ని గెలవండి.

పుస్తక పఠనం అలవాటు చేసుకోండి – జ్ఞాన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి.

ఒక మంచి పుస్తకం జీవితాన్ని మార్చగలదు;

ఒక మంచి అలవాటు భవిష్యత్తును తీర్చిదిద్దగలదు.ơ

**వ్యాసకర్త : వేల్పుల మహేందర్.**
**9912775834**
**ఎం.ఎస్సీ., ఎం.ఏ., ఎం.ఎడ్.**
**అధ్యాపకులు**



# అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని..
# ఆయుష్ ప్రతినిధులు బౌరంపేట వార్డు సమావేశం ఏర్పాటు

**కుత్బుల్లాపూర్, జూన్ 18, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కుత్బుల్లాపూర్ అంతర్జాతీయ యోగ దినోత్సవం కోసం ఏర్పాట్లు చేసి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి, డాక్టర్ కళావతి, డాక్టర్ రాజమోహన్, ఫార్మసిస్ట్ భాగ్యలక్ష్మి, యోగా టీచర్లు సాయి కృష్ణ , శిరీష బిజెపి నాయకులు డి. సీతారాం రెడ్డి, నల్ల రాజిరెడ్డి మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బౌరంపేట్ గ్రామం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆయుష్ పథకం కింద హోమియోపతి, ఆశా ఆరోగ్య కేంద్రం, యోగ సెంటర్ నిర్వహించడం జరుగుతుంది. బౌరంపేట్ లో యోగ సెంటర్ ప్రారంభించి 2 సంవత్సరాలు అవుతుంది ప్రస్తుతం 30 మంది వరకు శిక్షణ పొందుతున్నారు. వచ్చే సంవత్సరం కల్లా 100 మంది పైగా హాజరు ఉండాలని తెలియజేశారు. ప్రజలు ఈ యొక్క ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యోగ సృష్టి పుట్టినప్పటి నుండి ఎంతో మంది ఋషులు మునులు తపస్సు చేసి భవిష్యత్తు సమాజానికి ఆరోగ్యవంతమైన జీవనాన్ని అందించాలని వారి శ్రమ కృషి ఫలితం ఈరోజు మనం స్వీకరిస్తున్న ఆహారం యోగ, కానీ దానికి ప్రత్యేక ఒక రూపు తీసుకురావడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అయిన తర్వాత భారతీయ సంపద అయిన యోగాను విశ్వస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితిలో ప్రకటించడం చాలా సంతోషించే విషయం ప్రతి భారతీయునికి గర్వకారణం గత పదేళ్లుగా నాటి నుండి నేటి వరకు ఎంతో మందికి యోగ మీద జీవనశైలి మీద ఆలోచన వచ్చి చాలామంది యోగ సాధనకు కోరుకోవడం ఎంతోమందికి యోగ టీచర్లుగా ప్రభుత్వము, మరియు ప్రైవేటుగా జీవనోపాధిగా కాగలిగింది ప్రస్తుత దైనందిన



జీవితంలో పట్టణీకరణ పెరిగి శారీరక శ్రమ తగ్గడం యోగ తప్పనిసరి ఈ యొక్క అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు హోమియోపతి డాక్టర్లు మాట్లాడుతూ యోగ పునాది ఐతే హోమియో నీడ లాంటిది మానసిక రుగ్మతలు మానసిక వ్యాధులు పూర్తిగ నయం కావాలంటే సగం యోగ అయితే సగం హోమియోపతి ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న ఈ యొక్కకార్యక్రమం ప్రజలకు సేవ చేయాలని ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించారు.

# జూన్ 21న నీట్-యూజీ... ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, సంగారెడ్డి ప్రతినిధి:**

జూన్ 21న జిల్లాలో నిర్వహించనున్న నీట్-యూజీ 2026 పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. నీట్ పరీక్ష ఏర్పాట్లపై గురువారం జూమ్ ద్వారా సంబంధిత శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 9 పరీక్షా కేంద్రాల్లో 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానందున అత్యంత అప్రమత్తంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు తో ముడిపడి ఉన్న జాతీయ స్థాయి పరీక్ష కావడంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, పారిశుధ్య, ఫర్నిచర్, లైటింగ్, సీసీ కెమెరాల పనితీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయంగా జనరేటర్ ఏర్పాటు చేసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులను కోరారు.

**జిల్లాలో 9 సెంటర్లు, 2924 మంది అభ్యర్థులు..**

ప్రతి పరీక్ష గదిలో వాల్ క్లాక్ ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన మేరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ప్రాథమిక వైద్య సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం నీట్ పరీక్షను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి సమగ్ర భద్రతా ప్రణాళిక సిద్ధం చేశామని, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన మార్గదర్శకాలను పూర్తిగా చదివి, హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అమలులో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తదితర వస్తువులను తీసుకురావద్దని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా నోడల్ అధికారి భారతి దేవి, జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, వైద్య ఆరోగ్య, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్, పోస్టల్, రెవెన్యూ శాఖల అధికారులు, తహసీల్దార్లు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మిక సిబ్బందికి, డ్రైవర్స్ కి కనీస వేతనం 26,000 ఇవ్వాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, నారాయణ ఖేడ్ :** మున్సిపల్ కార్మికులకు డ్రైవర్లకు సిబ్బందికి పర్మిట్ చేయాలని సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మొదటి రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు సిబ్బంది కి డ్రైవర్లు కు పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26,000 పెంచాలని రిటర్మేట్ బెనిపిట్ పింఛన్ ప్రమాద భీమా 5లక్షలు అమలు చేయాలనీ కొత్తగా వచ్చిన కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి ఈఎస్ఐ – పిఎఫ్ అమలు చేయాలని మున్సిపల్ లో చేస్తున్న కార్మికులందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పట్టణ విస్తీర్ణంకు అనుకూలంగా వర్కర్లను డ్రైవర్లను నియమించారు. ప్రస్తుతం ఇతర మున్సిపాలిటీలో డ్రైవర్లకు 19500 అమలు చేస్తున్నారని అదే మాదిరిగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో డ్రైవర్లకు ఎలక్ట్రిషన్ ఇతర సిబ్బందికి 19500 జీవితం ఇవ్వాలని ఆదివారం పండగల సమయంలో సెలవులు ఇవ్వాలని మున్సిపల్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి సభ్యులు సరుకులు ప్రతి నెల ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మున్సిపల్ కార్మిక సిబ్బంది యొక్క సమస్యల పరిష్కారం చేయకుంటే పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షురాలు శకుంతల, చంద్రకళ, సిద్ధమ్మ, సాయమ్మ, సుశీల, బేబీ,రవి, సాయిలు, రాజు, సాయిలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ని కలిసిన కూకట్పల్లి బీ.ఆర్.ఎస్ నాయకులు

**కూకట్పల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వివాహ ఆహ్వాన పత్రిక అందచేత పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సభ్యులు**

**హైదరాబాద్, జూన్ 18,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాగం శంకర్ యాదవ్ సోదరుని వివాహ ఆహ్వాన పత్రికను కేటీఆర్ కీ అందజేసి, వివాహ వేడుకకు హాజరుకావలసిందిగా ఆహ్వానించారు. అలాగే మల్లేష్ యాదవ్ (రాజు యాదవ్) వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, కే.సాయిబాబా, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అతిలోడ్‌తో రోడ్లపై దూసుకెళ్తున్న వాహనం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, నారాయణ ఖేడ్ :**



గురువారం నాడు నారాయణఖేడ్ పట్టణంలో ప్రమాదానికి ఆహ్వానం!నగరంలోని ప్రధాన రహదారిపై ఓ సరుకు వాహనం సామర్థ్యానికి మించి భారీ లోడుతో ప్రయాణిస్తూ కనిపించింది. వాహనంపై ఎత్తుగా పేర్చిన బరువైన మూటలు ఏ క్షణమైనా కిందపడే ప్రమాదం ఉండటంతో ఇతర వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ఇలాంటి అతిలోడ్ వాహనాలు రోడ్డు భద్రతకు ముప్పుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. "ఒక చిన్న నిర్లక్ష్యం... భారీ ప్రమాదానికి దారితీయొచ్చు" అని వాహనదారులు హెచ్చరిస్తున్నారు.

# ప్రకృతిని రక్షిద్దాం.. భావితరాలకు ప్రాణవాయువును అందిద్దాం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, జహీరాబాద్ :** వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని జహీరాబాద్ ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాడు జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లీ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీఓ అశోక్, గ్రామస్తులతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం అత్యంత ఆవశ్యకం అని పేర్కొన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని, సహజ సిద్ధమైన ప్రాణవాయువును అందించేందుకే ఈ వన మహోత్సవం ద్వారా విస్తృతంగా మొక్కలు నాటుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలంటే కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. అలాగే నాటిన ప్రతి మొక్కనూ కంటికి రెప్పలా సంరక్షించు కోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

# మృతుని కుటుంబానికి కురుమ సంఘం ఆర్థిక సాయం...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి** జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన కురుమ సంఘం సభ్యులైన దిడ్డిగ కరుణాకర్ మరణం ఎంతో బాధాకరమని చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు దిడ్డిగ రమేష్ అన్నారు గురువారం రోజు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించి కురుమ సంఘం తరపున రూ,5,000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దిడ్డిగ రమేష్, ఉపాధ్యక్షులు మీస కర్ణాకర్, జనరల్ సెక్రటరీ చేట్కూరి స్వామి, సంఘం సలహాదారుడు చేట్కూరి కుమార్ కార్యవర్గ సభ్యులు దిడ్డిగ అనిల్ సంఘం సభ్యులు, కుల పెద్దమనుషులు పాల్గొన్నారు.

# కళ్ళులేని కబోది కల్లూరి రామచంద్ర రెడ్డి....

**తీరు మార్చుకోకపోతే గ్రామాల్లో తిరగనివ్వం.......**

**రాజపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ హెచ్చరిక...**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** అవగాహన, రాజకీయ స్థిరచిత్తం లేని బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి వ్యవహార తీరు మార్చుకోకపోతే గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తిరగనివ్వరని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా హెచ్చరించింది. గురువారం రోజు రాజపేట గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బాధ్యులతో కలసి మాట్లాడారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిత్యం 18 గంటలు పని చేస్తూ ప్రజల కోసం ప్రాంతం కోసం అహర్నిశలు కృషి చేస్తుండగా కల్లూరి రామచంద్ర రెడ్డి కళ్ళులేని కబోదిలా వ్యవహరిస్తున్నాడని అన్నారు. కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులు ఆలేరు అభివృద్ధి కోసం బిర్ల ఐలయ్య మంజూరీ చేస్తున్నప్పటికీ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కల్లూరి రామచంద్ర రెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇకనుండి అయనా స్థాయికి మించి మాట్లాడొద్దని హితవు పలికారు. రాబోయే ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని బీర్ల ఐలయ్య మరోసారి గెలిచి మంత్రి పదవి దక్కించుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం సోషల్ మీడియా కన్వీనర్ జన్న గణేష్, జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బూరుగుపాడులో రోడ్డు విస్తరణ వివాదం..

## 24 పేద కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్

**హైదరాబాద్ పల్స్, జూన్ 17, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో ఆర్అండ్‌బీ రహదారి విస్తరణ పనులు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. రహదారి విస్తరణ కోసం చేపట్టిన 42 అడుగుల మార్కింగ్ కారణంగా సుమారు 24 పేద కుటుంబాల ఇళ్లు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ బుధవారం స్పందిస్తూ, అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, పేద కుటుంబాల జీవితాలను సంక్షోభంలోకి నెట్టే విధంగా ఉండకూడదన్నారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న కుటుంబాలు తమ ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడితే వారి జీవనం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అధికారులు మరోసారి పరిశీలన జరపాలని కోరారు. రహదారి విస్తరణకు అవసరమైన మేర మాత్రమే స్థలాన్ని వినియోగించి



ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాల సమస్యలను తెలుసుకోవాలని, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో సమావేశమై పరిష్కార మార్గాలను అన్వేషించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. పేద కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, గ్రామ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అండగా నిలుస్తామని కొత్త లక్ష్మణ్ స్పష్టం చేశారు.

## జహీరాబాద్ త్రివేణివనం - ఎకో పార్కును వర్చువల్‌గా

# ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్,జహీరాబాద్, జూన్ 18:** జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న త్రివేణివనం – ఫారెస్ట్ ఎకో పార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైద్రాబాద్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చని వాతావరణం నెలకొల్పాలనే లక్ష్యంతో వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జహీరాబాద్ ప్రాంతం నిమ్జ్ ద్వారా పారిశ్రామిక స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటోందని, భారీ పరిశ్రమలు రావడంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కనే 208 ఎకరాల విస్తీర్ణంలో త్రివేణివనం అటవీ ఎకో పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో ఉన్న అన్ని సౌకర్యాలు త్రివేణివనంలో కల్పించినునట్లు చెప్పారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్లు, అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించే అలవాటు చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కనే ఉన్న త్రివేణివనం– ఫారెస్ట్ ఎకో పార్కు ఎంతో ఆకర్షణీయంగా అభివృద్ధి చేయబడిందన్నారు. పార్కులో సైక్లింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించి పార్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్‌రావు మాట్లాడుతూ త్రివేణివనం జహీరాబాద్ ప్రజలకు గొప్ప వరమని అన్నారు. మనిషి జీవితంలో చెట్లతో విడదీయరాని అనుబంధం ఉందని, చెట్లు ఉంటేనే మానవ మనుగడ సుసంపన్నంగా ఉంటుందని పేర్కొన్నారు.




ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని కోరారు. అనంతరం అతిథులు అటవీ శాఖ రూపొందించిన వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిమ్మట సఫారీ వాహనంలో ఎకో పార్కును సందర్శించి వివిధ సౌకర్యాలను పరిశీలించడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం జెండా ఊపి సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, రాష్ట్ర కాంగ్రెస్ నేత ఉజ్వల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ యూనిస్, జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి, స్థానిక రేంజ్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ రావు, ఆర్డీఓ దేవుజా, తహసీల్దార్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం.. అడ్డుకున్న పోలీసులు

## గన్ పార్కు వద్ద అరెస్టులు

హైదరాబాద్, జూన్ 18,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ వివక్ష,నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు. తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు



ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని,జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్





కుమార్, యాదగిరి, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే.పాండురంగారావు, పద్మనాభరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్ పూదరి, ఎం.రవికుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా, కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్, రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి “పెన్షన్” పేదలకు టెన్షన్..

## పేదలపై ఎందుకీ ఈ కక్ష

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్!**

**కుత్బుల్లాపూర్, జూన్ 18, హైదరాబాద్ పల్స్ న్యూస్:** తెలంగాణా ?రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, పేదలకు పెన్షన్లు ఇవ్వడంలో ఘోరంగా విఫలమైంది. దాదాపు 20 లక్షల కొత్త, పాత దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టి అవ్వాతాతలను, వికలాంగులను, ఒంటరి మహిళలను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ నరకం చూపిస్తోంది ఈ కాంగ్రెస్ సర్కార్!.

**కాంగ్రెస్ మోసాలు వాస్తవాలు**

మాట తప్పిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు రూ. 6 వేలు, వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు ఎలాంటి పెంపు లేకుండా పాత పెన్షన్లే ఇస్తూ పేదలను నడిరోడ్డుపై నిలబెట్టింది. 20 లక్షల దరఖాస్తులు పెండింగ్ గత ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా కలిపి దాదాపు 20 లక్షల మంది అర్హులు “చేయూత” పెన్షన్ల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. కేవలం 2 లక్షల పెన్షన్లా..? బడ్జెట్‌లో కేవలం 2 లక్షల కొత్త పెన్షన్లనే మంజూరు చేయడం అంటే మిగతా 18 లక్షల మంది పేదల పొట్ట కొట్టడమే కదా..? నాడు కేసీఆర్ హయాంలో నాడు మన కేసీఆర్ నాయకత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్లు ఇంటికే అందేవి. కానీ నేడు కాంగ్రెస్ పాలనలో పేదలకు దక్కింది కేవలం “టెన్షన్” మాత్రమే! జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని మరియు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క అర్హుడికి తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పెన్షన్ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం పేదల హక్కుల కోసం మన పోరాటం ఆగేదు లేదు.



# కంటోన్మెంట్ భూ వివాదంపై కొనసాగుతున్న రాజకీయ రగడ

**ఎమ్మెల్యే శ్రీగణేష్ కౌంటర్ కీ కంటోన్మెంట్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్ కౌంటర్**

**బోయిన్పల్లి, జూన్ 18,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** సికింద్రాబాద్ పరిధిలోని కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి మండలంలోని సర్వే నెం 157/1 ఎనిమిది ఎకరాల స్థల వివాదంపై కొనసాగుతున్న రాజకీయ రగడ. బుధవారం కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియా సమావేశంలో కేటీఆర్ పై చేసిన 50 కోట్ల ఆరోపణలపై బగ్గుమన్న బి.ఆర్.ఎస్. గురువారం జక్కుల మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీ గణేష్ పై ఘాటుగా విమర్శలు చేసారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని బోయినపల్లి లోని ల్యాండ్ విషయంలో కేటీఆర్ కు 50 కోట్లు డబ్బులు ముట్టినాయని అందుకే వారికి అనుమతులు ఇచ్చారని అందుకు బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగాయని ఆరో పెంచటం ఖండిస్తున్నట్టు బి.ఆర్.ఎస్ నాయకులు వెల్లడించారు. బోయిన్పల్లిలోని జక్కుల మహేశ్వర్ రెడ్డి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో బి.ఆర్.ఎస్ ఉద్యమ నాయకుడు మాజీ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్ కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మైనింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే నివేదిత మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాజీ బోర్డు మెంబర్లపై చేసిన వ్యాఖ్యలు నిజం లేదని మన్నే క్రిశాంక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోన్మెంట్లో జరిగిన అభివృద్ధి బిఆర్ఎస్ పాలనలోనే జరిగిందని కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని భూ కబ్జాలు అవినీతిమయంగా మారిందని అన్నారు. ఇలాంటి




భూములు కబ్జాకు గురికావటం పేదవాళ్ల గుడిసెల ముందు బుల్డోజల్లు పెట్టి బెదిరించటం కాంగ్రెస్ ప్రభుత్వా హయాంలోనే జరుగుతున్నాయని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే 5 కోట్లు తీసుకున్నారని ఈ కబ్జా విషయంలో స్పందించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, నళిని, టిఎన్ శ్రీనివాస్,అనిత ప్రభాకర్, లోకనాథం, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** అధికారికంగా సొసైటీ సభ్యులు నడుపుకునే ఇసుక ర్యాంపు నుండే ఇసుక సరఫరా కావాలే తప్ప మైనింగ్ అధికారులు సొసైటీ సభ్యులు అనుమతి లేకుండా గోదావరి ఇసుకను తరలించడం గాని, ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకొని ఇసుక నిలువలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం నాడు ఉదయం సారపాక లోని తాళ్ల గొమ్మురు గోదావరి పరిసరాలలోని ఇసుక నిల్వలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇస్తూ సోంపల్లి అధికారిక ఇసుక ర్యాంపుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అలాగే అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలించి నిలువ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినందున ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. సొసైటీ సభ్యులు అధికారికంగా నిర్వహించే ఇసుక ర్యాంపులు నుండే ఇసుక సరఫరా కావాలని, అక్రమంగా ఇసుక తరలించకుండా గోదావరి ఇసుక ఉన్న ప్రదేశాలలో కంచెలు కానీ, కందకాలు కానీ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు తప్పనిసరిగా గోదావరి పరిసరాలలోని కరకట్ట ప్రదేశాలలో 24 గంటలు ఇసుక అక్రమంగా తరలించకుండా నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా సభ్యుల అనుమతి లేకుండా అనధికారికంగా ఇసుకను తరలించే వారి వాహనాలను సీజ్ చేసి ఇసుక సరఫరా



చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవాలని అన్నారు. ఇకనుండి తప్పనిసరిగా ఏదో ఒక సమయంలో ఇసుక ర్యాంపులను తనిఖీ చేస్తూ ఉంటానని, అధికారికంగా ఇసుక ర్యాంపులు నిర్వహించే సభ్యులు అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీగా మీయొక్క ఇసుక ర్యాంపులను నడుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి సమ్మయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోలిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ....

**మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన బీర్ల ఐలయ్య, బండ్రు శోభారాణి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమైన విషయమని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.అదేవిధంగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికి తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.





## మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటమే మార్గం సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా మార్గం రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్ పల్స్, జూన్ 18, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మిషన్ భగీరథలో పనిచేస్తున్న వాల్వ్ ఆపరేటర్లు, లైన్‌మెన్లు, ఫిట్టర్లు, ఎలక్ట్రిషియన్లు, పంప్ ఆపరేటర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా నూతన ఉపాధ్యక్షుడు మార్గం రమేష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన మిషన్ భగీరథ కార్మికుల హక్కుల పరిరక్షణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన రమేష్, తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించడం కార్మికులకు భారంగా మారిందన్నారు. పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా జీతాలు లేకపోవడంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు న్యాయమైన వేతనాలు కల్పించడం యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు మరియు యాజమాన్య ప్రతినిధులు కార్మికుల సమస్యలపై తక్షణమే స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మరింత బలంగా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో మార్గం రమేష్‌ను మిషన్ భగీరథ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, కార్మిక సంఘ నాయకులు, సభ్యులు మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## నోటు పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ రావు

**కి. శే. నాగ అరవింద్ జ్ఞపకార్థంగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బార్లు వితరణ**

**సంతోషదాయకం ప్రధానోపాధ్యాయులు బి.శంకర్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జున్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల ప్రగతి, పాఠశాల నిర్వహణ, అభివృద్ధి తీరును గమనించి, గత సవంత్సరం పాఠశాల ఆవరణ గచ్చు వితరణ చేసారు. విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఏ సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారము ఈ విద్యా సంవత్సరంలో తిమ్మంపేట పాఠశాల విద్యార్థుల అవసరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శంకర్.నామాల ప్రసాద్, నామాల కుమారి దంపతుల దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి, తక్షణమే సహాయం చేయడానికి అంగీకరించారు. నోటు పుస్తకాలు స్టేషనరీ.వారు అందించిన ఆర్థిక సహాయంతో వెంటనే తెప్పించి విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ రావు చే పంపిణి చేశామని ప్రధానోపాధ్యాయులు బి శంకర్ తెలియ జేసినారు. నామాల ప్రసాద్, నామాల కుమారి దంపతుల స్ఫూర్తితో మరింత మంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల, విద్యార్థుల అభివృద్ధిలో భాగస్తులు కావాలని ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలియజేశారు.పాఠశాలకు ఆర్థిక సహాయం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు బి శంకర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల, సురేష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు పుప్పాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## 5లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన సంపంగి అండాలు కుటుంబానికి మంజూరి అయిన రూ,5 లక్షల రూపాయల చెక్కును గురువారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల విద్యుత్ ఏఈ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**80 కేజీల గంజాయి, కారు స్వాధీనం చేసుకున్న మణుగూరు పోలీసులు.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** మణుగూరు మండలం తోగ్గుడెం వద్ద పోలీస్ తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భద్రాచలం నుండి ఒరిస్సాకు స్కార్పియో వాహనంలో 80 కేజీల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న మణుగూరు పోలీసులు వారి వద్ద నుండి 80 కేజీల గంజాయితో పాటు స్కార్పియో ను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురు రాజస్థాన్ కు చెందిన సురేంద్ర సింగ్, ధర్మేంద్ర కుమార్ లుగా తెలిపారు. కేసు నమోదు చేసి రీమెండ్ కు తరలిస్తున్నట్లు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు సిఐ నాగబాబు, ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై రవుఫ్ లు, హెడ్ కానిస్టేబుల్ దామోదర్, కానిస్టేబుల్ మురారి పాల్గొన్నారు.


# తేనెటిగలు అంతరిస్తే మానవ మనుగడకే పెద్ద ప్రమాదం

**సెమినార్ లో కెవికె సీనియర్ శాస్త్రవేత్త వరప్రసాద్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, జహీరాబాద్ :** డిడిఎస్, కెవికెల ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం పై రెండు రోజుల డిస్టిక్ సెమినార్ ను గురువారం ప్రారంభించారు. ఇందులో భాగంగా రైతులకు, మహిళలకు అవగాహన కల్పించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.దివ్య మాట్లాడుతూ తేనెటీగల ప్రాముఖ్యత, మానవ మనుగడకు, పంటలకు మరియు పర్యావరణానికి అవి చేస్తున్న సహాయాన్ని వివరిస్తూ వాటిని కాపాడుకునే దిశగా అందరూ వెళ్లాలని ప్రోత్సహించారు. సీనియర్ శాస్త్రవేత్త డా. సి వరప్రసాద్ మాట్లాడుతూ మనం వాడే అనేక రకాల కెమికల్ రసాయనాల వల్ల, పొల్యూషన్ తో తేనెటీగలు అంతరించిపోతున్నాయి, కానీ తేనెటీగలు గనుక అంతరించిపోతే మానవ మనుగడ కూడా ఇంకా నాలుగేళ్లలో ముగుస్తుందన్నారు. అవి లేకపోతే పరాగసంపర్కం పైన ప్రభావం చూపించి పంట దిగుబడులు లేక మానవులు కూడా ఆహారం లేక ఉండాల్సి వస్తుంది అని వాటి ప్రాముఖ్యత తెలిపారు. జహీరాబాద్ మండల ఉద్యాన శాఖ అధికారి పండరి మాట్లాడుతూ తేనెటీగల శిక్షణ కార్యక్రమం పొందిన తర్వాత ఆర్ఎడి స్కీం ద్వారా తేనె పెట్టను 40 శాతం సబ్సిడీతో బాక్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యాన శాఖలో ఉన్న అనేక రకాల పథకాలను వివరిస్తూ వాటిని ఉపయోగించుకోవాలని రైతులను కోరారు. పరిపూర్ణ, బి కీపర్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకంలో తనకున్న అనుభవాన్ని వ్యక్తం చేస్తూ తేనెటీగల పెంపకం వల్ల అనేక రకాల లాభాలు పొందవచ్చునని, వాటి నుండి తేనె కాదు అనేక రకాల ఉత్పత్తులు అయిన మైనం, పుప్పడి, రాజాహారం, ప్రొపోలీసె, తేనె ముల్లు యొక్క విషం తయారు చేయవచ్చున్నారు. వీటితో కూడా అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయన్నారు.

# సీఏ లో ఉత్తీర్ణత సాధించిన అంకతి దీపిక



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబానికి చెందిన అంకతి బిక్షపతి కవితల కుమార్తె అంకతి దీపిక సీఏ లో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అన్ని పార్టీల నాయకులు, అంకతి బిక్షపతి చిన్ననాటి స్నేహితులు 1987 – 88 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు దీపికను ప్రత్యేకంగా అభినందించారు.

# నాటుసారా దందాపై ఎక్సైజ్ కొరడా.. భారీగా బెల్లం పానకం ధ్వంసం

**హైదరాబాద్ పల్స్, జూన్ 18, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని పలు గ్రామాల్లో సాగుతున్న అక్రమ నాటుసారా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా బుద్ధారం తండా, మర్రిగూడెం, శేరిపురం, పిన్నిరెడ్డిగూడెం గ్రామాలను లక్ష్యంగా చేసుకుని మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, జిల్లా టాస్క్‌ఫోర్స్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో నాటుసారా తయారీ, నిల్వ మరియు విక్రయాలకు పాల్పడుతున్న తొమ్మిది మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి ముప్పై లీటర్ల నాటుసారా, ముప్పై కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నాటుసారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లం పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమ మద్యం తయారీని పూర్తిగా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే నాటుసారా తయారీదారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. కేసు నమోదు చేసిన నిందితులను అనంతరం గార్ల తహసీల్దార్ ఎదుట హాజరుపర్చి బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఈ సంయుక్త



దాడుల్లో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రత్యేక తనిఖీలను విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం నిర్మూలనే లక్ష్యంగా మరిన్ని దాడులు చేపడతామని అధికారులు పేర్కొన్నారు.

# డోర్నకల్‌లో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర హెచ్చరిక**

**హైదరాబాద్ పల్స్, జూన్ 18, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు గురువారం పలు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వానాకాలం సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువులు, విత్తనాల నిల్వలు, అమ్మకాల వివరాలు, స్టాక్ రిజిస్టర్లు మరియు ఇతర రికార్డులను అధికారులు పరిశీలించారు. రైతులకు ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు



విక్రయించాలని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని డీలర్లు, దుకాణ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలు లేదా నాసిరకం వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించినట్లు తేలితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజయచంద్ర హెచ్చరించారు. రైతులను ఇతర వస్తువులు కొనుగోలు చేయాలని బలవంతం చేయరాదని కూడా సూచించారు. జిల్లాలో యూరియా సరఫరా సమృద్ధిగా ఉందని, రైతులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. యూరియా కొనుగోలు చేయదలిచిన రైతులు ప్రభుత్వ యాప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసి రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి కర్పూరపు అనిల్ కుమార్, ఏఈఓలు, సంబంధిత దుకాణాల ప్రతినిధులు పాల్గొన్నారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

# అక్రమ సంబంధం కేసులో భర్త విజయం.. సంచలన తీర్పు ఇచ్చిన కోర్టు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, కేరళ డెస్క్:**
పెళ్లికి ముందు శారీరక సంబంధాలు, పెళ్లి తర్వాత వివాహేతర సంబంధాలు వంటి విషయాల్లో చట్టాలు దాదాపుగా మహిళలకే అనుకూలంగా ఉన్న క్రమంలో.. ఓ భర్త తన భార్య అక్రమ సంబంధంపై వేసిన కేసును గెలిచాడు. తనతో పెళ్లి తర్వాత కూడా భార్య మరొకరితో వివాహేతర సంబంధాన్ని కొనసాగించడంతో తాను తీవ్ర మానసిక క్షోభకు గురయ్యానని, ఆమె చేసిన మోసానికి తన వైవాహిక జీవితం దెబ్బతిన్నదంటూ కేరళలోని పతనంతిట్ట ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. తన భార్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులపై వేసిన పిటిషన్ ను న్యాయస్థానం విచారించి, కీలక తీర్పు వెలువరించింది.

**బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..**

ఇద్దరికీ అది రెండో పెళ్లి. పెళ్లి తర్వాత కూడా తన భార్య మరొక వ్యక్తితో శారీరక సంబంధాన్ని కొనసాగించిందన్నది అతని ఆరోపణ. అంతేకాక.. పెళ్లికి ముందే తనకు తెలియకుండా ఆమె అబార్షన్ చేయించుకుందని, పెళ్లయ్యాక మరోసారి అబార్షన్ చేయించుకుందని ఆయన కోర్టుకు వెల్లడించాడు. ఈ కేసులో కోర్టు.. సదరు భార్యతో పాటు ఆమె తల్లి, సోదరులు, ఆమె స్నేహితుడిని దోషులుగా తేల్చింది. వారి పెళ్లి బంధం తెగిపోయేందుకు కుటుంబీకులు, సన్నిహితుడు కారణమయ్యారని, కుట్ర పన్నారని కోర్టు నిర్ధారించింది. పిటిషనర్ కు, అతని కుటుంబానికి పరువు నష్టం కలిగించినందుకు రూ.15 లక్షల పరిహారం, 2018 జులైలో పిటిషన్ దాఖలవ్వగా పరిహారంపై 6 శాతం వడ్డీ కూడా చెల్లించాలని ఆదేశించింది. అంతేకాక.. పెళ్లి సమయంలో వరుడి కుటుంబం సమర్పించిన 32 గ్రాముల బంగారు




ఆభరణాలను కూడా ఆమె భర్తకు తిరిగి ఇచ్చేయాలని తీర్పులో పేర్కొంది. వైవాహిక బంధం దెబ్బతినడానికి కారణమయ్యేలా మూడో వ్యక్తి జోక్యం చేసుకుంటే, వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చనే సుప్రీంకోర్టు తీర్పును ఆధారంగా చేసుకుని ఫ్యామిలీ కోర్టు తుది తీర్పును వెలువరించింది.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం ఫకీరుగూడెం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఐశ్వర్యాలు నెలకొనాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గ్రామ దేవతల ఆలయాలు ప్రతీకలని అన్నారు. గ్రామాల్లో ప్రజల ఐక్యత, భక్తి, ఆధ్యాత్మికతకు ఇలాంటి ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాల్లో ఆలయాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. భక్తి భావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చికటి మామిడి గ్రామ అభివృద్ధికి మరో అడుగు....

**హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చికటి మామిడి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ, డ్రైనేజీ నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి





సౌకర్యాలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. చికటి మామిడి గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దారుణం.. మూడేళ్ల చిన్నారిపై

# లైంగిక దాడి.. కరాటే కోచ్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, తెలంగాణ డెస్క్:**
హైదరాబాద్‌లో మూడేళ్లన్నర చిన్నారిపై జరిగిన లైంగిక దాడి కేసులో స్థానిక కోర్టు సంచలన తీర్పునిచ్చింది. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన జిమ్నాస్టిక్స్, కరాటే కోచ్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. అదే సమయంలో, ఈ నేరానికి పరోక్షంగా కారణమైన స్కూల్ ప్రిన్సిపాల్‌కు కూడా నిర్లక్ష్యం వహించినందుకు గానూ మూడేళ్ల జైలు శిక్ష విధించింది. రాజేంద్రనగర్‌లోని రంగారెడ్డి జిల్లా రేప్ మరియు పోక్సో కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి టి. శ్రీనివాస్ ఈ తీర్పును వెలువరించారు.లిపోలీసు రికార్డుల ప్రకారం..లి ఈ దారుణమైన ఘటన 2019 జూన్ 20న సైబరాబాద్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఒక ప్రైవేట్ ప్రి-స్కూల్‌లో జరిగింది. ఆ రోజు స్కూల్ వ్యాన్ ఆలస్యం కావడంతో ఆ చిన్నారిని చూసుకోవడానికి ఎవరూ లేరు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకున్న చిక్కడపల్లి అశోక్‌నగర్‌కు చెందిన మార్షల్ ఆర్ట్స్ కోచ్, 31 ఏళ్ల కురా



కిరణ్ సాయి ఆ బాలికను స్కూల్ పై అంతస్తులో ఉన్న జిమ్నాస్టిక్స్ గదిలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఎవరూ లేని సమయంలో బాలికపై క్రూరంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. చిన్నారి గట్టిగా ఏడవడంతో, ఆమెను కింద వదిలేసి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకు బాలిక ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు రావడం, శారీరక నొప్పితో బాధపడుతుండటం తండ్రి గమనించారు. స్కూల్‌కు వెళ్లనంటూ ఏడుస్తూ 'కిరణ్' అనే వ్యక్తి పేరును ఆ చిన్నారి చెప్పడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. 2019 జూన్ 27న బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా, మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి జూలై 2న కోచ్ కిరణ్‌తో పాటు ప్రిన్సిపాల్ దీపికను అరెస్ట్ చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే భద్రతా లోపం ఏర్పడి ఈ దారుణం జరిగిందని పోలీసులు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. తీవ్రమైన విచారణ అనంతరం కోర్టు నిందితులకు కఠిన శిక్షలు ఖరారు చేసింది. ప్రధాన నిందితుడు కిరణ్ సాయికి ఐపీసీ సెక్షన్ 376(ఎ)(బి), పోక్సో చట్టంలోని నిబంధనల ప్రకారం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 20,000 జరిమానా విధించింది. అలాగే, పిల్లల భద్రతలో ఘోరమైన నిర్లక్ష్యం వహించినందుకు గానూ ప్రిన్సిపాల్ చిలకముక్కు దీపిక (37)కు జువైనల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 75 కింద మూడేళ్ల సాధారణ జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా విధించారు. దీంతో పాటు బాధితురాలికి రూ. 3 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించినట్లు సైబరాబాద్ డీసీపీ (క్రైమ్స్) ఎ. ముత్యం రెడ్డి తెలిపారు.

# ఆహార కల్తీపై ఉక్కుపాదం.. హైడ్రా తరహాలో స్పెషల్ ఫోర్స్! సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, తెలంగాణ బ్యూరో:**
మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల కల్తీ ఇప్పుడు అతిపెద్ద సమస్యగా మారింది. ఈ క్రమంలో నిత్యావసర వస్తువుల కల్తీని అరికట్టేందుకు తెలంగాణప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైడ్రా, ఈగల్ ఫోర్స్‌ల మాదిరిగా ఒక బలమైన స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసే సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కొత్త యూనిట్ నిత్యావసరాలైన పాలు, నూనెలు, మసాలాలు, ఆహారపదార్థాలు తదితర వస్తువుల్లో జరుగుతున్న కల్తీ దందాపై చర్యలు తీసుకుంటుంది.

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కేటుగాళ్ల దందా**

ప్రస్తుతం మార్కెట్‌లో దాదాపు అన్ని వస్తువుల్లోనూ కల్తీ సాగుతోంది. తినే ఆహారం నుంచి తాగేనీటి వరకు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కేటుగాళ్లు భారీగా దందా చేస్తున్నారు. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ అధికారులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నా ఆహారకల్తీ తీవ్రంగా ఉండటంతో కల్తీ కట్టడి కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సీరియస్ అయి, ప్రత్యేక ఫోర్స్ ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని నిర్ణయించింది.

**లైసెన్సులు రద్దు చేసే అధికారం**

సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో రెవెన్యూ, మున్సిపల్, హెల్త్, పోలీస్ శాఖల అధికారులను కలిపి ఈ ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్పెషల్ ఫోర్స్‌కు సెర్చ్, సీజ్ ఆపరేషన్లు నిర్వహించే, భారీగా జరిమానాలు విధించే, లైసెన్సులు రద్దు చేసే వంటి విస్తృత అధికారాలు కట్టబెట్టనున్నారు.

**సీజ్ చేయటం, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయటం వంటి చర్యలు**

కల్తీ ఉత్పత్తుల తయారీ కేంద్రాలపై దాడులు చేసి, సంబంధిత హోటళ్లు, గోడౌన్లను సీజ్ చేయడం, నిందితులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయడం వంటి చర్యలు తీసుకునే అధికారాలు కల్పించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుత ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న సిబ్బంది కొరత, అధికారాల లోపాలను దృష్టిలో ఉంచుకొని ఈ కొత్త



ఫోర్స్ రూపొందించబడుతోంది.

**కల్తీ ముఠాలపై చర్యలు**

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే సమగ్ర ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. నిధుల కేటాయింపు, చట్టపరమైన అధికారాలు, సమన్వయ వ్యవస్థలపై సుదీర్ఘచర్చలు జరిపి రిపోర్ట్ తయారు చేశారు. త్వరలోనే కేబినెట్ ఆమోదం పొంది అమలులోకి తీసుకురానున్నారు. ఈ ఫోర్స్ పాలు, నూనె, మసాలా, హోటల్ ఆహారాలు వంటి ప్రతి వస్తువుపై నిరంతర నిఘా పెట్టి, కల్తీ ముఠాలను ఎదుర్కొంటుంది. ఈ చర్యలు ప్రజల ఆరోగ్య రక్షణలో ముఖ్యమైన మలుపుగా చూడవచ్చు.

# క్యాన్సర్ వైద్యంలో యశోద ఆసుపత్రిలో నూతన విప్లవం....

**దేశంలోనే మొదటిసారిగా యశోద ఆసుపత్రిలో "హైపర్ సైట్" చికిత్స అందుబాటులోకి**

**ప్రపంచ స్థాయి సాంకేతికతతో క్యాన్సర్ చికిత్స**

**క్యాన్సర్ నిపుణులు డాక్టర్ టీ.స్రవంతి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి, దేశంలోనే వైద్య సేవల్లో సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న సికింద్రాబాద్ లోని ప్రముఖ యశోద ఆసుపత్రి క్యాన్సర్ రోగుల పాలిట వరంగా మారింది. ప్రపంచ స్థాయి నాణ్యమైన చికిత్సను సామాన్యులకు సైతం అందుబాటులోకి తెస్తూ, క్యాన్సర్ వైద్యంలో సరికొత్త విప్లవానికి తెరలేపింది. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యంత అధునాతనమైన "హైపర్ సైట్" రేడియేషన్ టెక్నాలజీని యశోద ఆసుపత్రి ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సంకల్ప హోటల్ లో గురువారం క్యాన్సర్ నిపుణులు యశోద ఆసుపత్రి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ ప్రపంచస్థాయిలో క్యాన్సర్ పై వస్తున్న మార్పులు చికిత్స అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ.... దేశంలోనే క్యాన్సర్ వ్యాధిపై నివారణకు "హైపర్ సైట్" సాంకేతికతతో యశోద ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం ఒక విప్లవం అన్నారు. ఈ నూతన సాంకేతికత ద్వారా వివిధ రకాల క్యాన్సర్లకు అత్యంత ఖచ్చితత్వంతో కూడిన చికిత్స అందించడం సాధ్యమవుతుందని ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ స్రవంతి తెలిపారు. సాధారణంగా క్యాన్సర్ అనగానే ప్రజల్లో తీవ్రమైన భయాందోళనలు నెలకొంటాయని, అయితే సరైన సమయంలో వ్యాధిని గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేయవచ్చని డాక్టర్ స్రవంతి పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన "హైపర్ సైట్" టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణితుల (టూమర్స్) పరిమాణాన్ని, అవి ఉన్న స్థానాన్ని సెకన్ల వ్యవధిలో, అత్యంత స్పష్టమైన ఇమేజింగ్ ద్వారా స్క్రీన్‌పై చూడవచ్చని వివరించారు. దీనివల్ల కణితి చుట్టూ ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, కేవలం క్యాన్సర్ కణాలపై మాత్రమే రేడియేషన్ ప్రభావం పడేలా ఖచ్చితమైన చికిత్స అందించవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్, గ్యాస్ట్రోఇంటెస్టినల్ మరియు తల-మెడ భాగాలలో వచ్చే వివిధ రకాల క్యాన్సర్లకు ఈ విధానం అద్భుతంగా పనిచేస్తుందని ఆమె అన్నారు. ఈ సరికొత్త చికిత్సా విధానం వల్ల రోగులు ఆసుపత్రిలో గడపాల్సిన సమయం చాలా వరకు తగ్గుతుందని, రేడియేషన్ దుష్ప్రభావాలు సైడ్ ఎఫెక్ట్స్ కూడా




తక్కువగా ఉంటాయని డాక్టర్ స్రవంతి స్పష్టం చేశారు. క్యాన్సర్ పట్ల సమాజంలో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక మౌలిక వసతులు కలిగిన యశోద ఆసుపత్రిలో ఈ "హైపర్ సైట్" టెక్నాలజీ అందుబాటులోకి రావడం దేశీయ వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు. ఎలాంటి సంక్లిష్టమైన క్యాన్సర్ రకాలకైనా ఇక్కడ అంతర్జాతీయ స్థాయి చికిత్స లభిస్తుందని, రోగులు ధైర్యంగా ఉండి వ్యాధిపై పోరాడి క్యాన్సర్ పై విజయం సాధించాలని డాక్టర్ స్రవంతి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ యం. వెంకట్, జనరల్ మేనేజర్ కే,సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకు రావాలి....

### అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.... కాసుల నరేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గురువారం రోజు ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలోని ఎంఈఓ ఎర్ర లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అలాగే ఆలేరు పట్టణం లోని ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్, బస్సు, పుస్తకాలు, యూనిఫాం పేర్లతో అధిక ఫీజులు తీసుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రతి విద్య సంస్థ ఫీజు నిర్మాణాన్ని ప్రభుత్వ పర్యవేక్షణలో అమలు చేయాలని ఫీజుల




భారం వల్ల విద్యార్థులు చదువు మానేయకుండా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,సభ్యులు సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## భార్యాభర్తల గొడవల వల్లే కవిత ఆత్మహత్యా....

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన నాశమైన కవిత భర్త చిత్తారి భార్యాభర్తల మధ్య గొడవల కారణంగానే కవిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని అదే గ్రామానికి చెందిన లకడమైన రాజు తెలిపారు. గురువారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడారు వివరాలు చెబుతూ కుషాయిగూడలో నివాసముంటున్న కవిత భర్త చిత్తారి మధ్య తరచూ గొడవలు కారణంగా, గతంలో పలుమార్లు హింసించడం జరిగిందని చెప్పారు. సమీప నిర్వాహకులు ఈ విషయాన్ని చెప్పినట్లు, తనకు కవితకు భూతగాదాలు ఉన్నవని తప్పుడు సమాచారం ఇచ్చినట్లు రాజు చెప్పారు

## రాజపేటలో ఎస్ఐఆర్ పై బి.ఎల్.వో, బి.ఎల్.వో సూపర్వైజర్లకు శిక్షణ....

**రాజపేట ఎస్ఐఆర్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఈనెల 25వ తేదీ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రారంభం కాబోతున్న సందర్భంగా గురువారం రోజు రాజపేట బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకా రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. తహసీల్దార్ వల్లపు ప్రదీప్ వెంట ఉండగా బిఎల్వోలకు కిట్లు పంపిణీ జరిగింది. ఎస్ఐఆర్ పై శిక్షణ ఇవ్వడానికి ఏఎల్ఎం టి.దినేష్ కుమార్, ఉదయ్ కుమార్ లున్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలతో పాటు బిఎల్ఓ సూపర్వైజర్లు ఏఆర్ఐ నర్సింహులు, ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రహ్మత్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ లతో పాటు జీపీవో లు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక భారం తగ్గించేందుకే కళ్యాణలక్ష్మి పథకం : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 18, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అందులో కళ్యాణలక్ష్మి పథకం అత్యంత ముఖ్యమైనదని, ఆడబిడ్డల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని సూచించారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, ఆడపిల్లల వివాహాల విషయంలో తల్లిదండ్రులకు ఇది గొప్ప ఆర్థిక సహాయంగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేసి వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.